www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
సిరి
People's Voice వార్తపత్రిక
శనివారం
జూలై-18-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 190
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 4


# సంగారెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాబ్ డ్రైవ్

సంగారెడ్డి : జూలై 17 (సిరి న్యూస్) ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ బి వి స్కిల్లింగ్ ఫౌండేషన్, ఐ ఐ టి హెచ్ మరియు కళాశాల టీఎస్ కేసి విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఐఐటి హెచ్ లో ఉపాధి అవకాశాల కోసం జాబ్ డ్రైవ్ నిర్వహించారు.

2






# నవ్వుల పాలవుతున్న నాలుగో స్తంభం!

**మెదక్ ప్రెస్ క్లబ్ ఎన్నికలపై ఏళ్లుగా అశ్రద్ధ**

**సమస్యల వలయంలో విలేకరులు**

- మెదక్ జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల మనుగడకే పొంచి ఉన్న ముప్పు
- రెండేళ్లు గడుస్తున్నా ప్రెస్ క్లబ్ ఎన్నికల ఊసే ఎత్తని వైనం
- సమాజంలో తప్పులను ఎత్తిచూపే విలేకరులు సొంత సమస్యలను తీర్చుకోలేని దీనస్థితి




- పేరుకే ప్రెస్ క్లబ్.. అంతా బయటి వ్యక్తుల పెత్తనమే
- నిర్లక్ష్యంతో శిథిలావస్థకు చేరుతున్న భవనం..
- వార్తలు రాయాలంటే విపరీతమైన ఒత్తిళ్లు..
- బయటి వారి వార్నింగులతో ఆత్మవిశ్వాసానికి దెబ్బ
- సీనియర్లు, యూనియన్ నేతల మౌనంపై మెదక్ జర్నలిస్టుల ఆవేదన

3

సమాజంలో జరిగే అన్యాయాలను, అక్రమాలను ఎండగడుతూ ప్రజల పక్షాన నిలిచే 'ఫోర్త్ ఎస్టేట్' మెదక్ జిల్లా కేంద్రంలో ఇప్పుడు నవ్వుల పాలు అవుతోంది. సమాజంలో ఎక్కడైనా కాలపరిమితి ముగిసి ఎన్నికలు జరపకపోతే పేజీలకు పేజీలు వార్తలు రాసే విలేకరులు.. నేడు తమ సొంత ఇంటి సమస్యను మాత్రం పరిష్కరించుకోలేక పోతున్నారనే చర్చ జోరుగా సాగుతోంది. మెదక్ ప్రెస్ క్లబ్ కమిటీ కాలపరిమితి ముగిసి ఏండ్లు గడుస్తున్నా.. ఇంతవరకు నూతన కార్యవర్గ ఎన్నికల ఊసే ఎత్తకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. గతంలో అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నిక కావడంతో ఆ పదవి ఖాళీ అయింది. అయినా కొత్త కమిటీని ఎన్నుకోవడంలో చూపుతున్న అశ్రద్ధ జర్నలిస్టుల ఐక్యతను ప్రశ్నార్థకం చేస్తోంది.

(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్)




# ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు తొలగించాలి

- ప్రత్యామ్నాయ స్థలాలను కేటాయించాలి
- ఆటోల కోసం ప్రత్యేక స్టాండ్ల ఏర్పాటు చేయాలి
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్
- పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణపై అధికారులతో సుదీర్ఘ చర్చ

2

సంగారెడ్డి, జూలై 17 (సిరి న్యూస్): సంగారెడ్డి పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ శుక్రవారం పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పట్టణంలోని చౌరస్తా, ఓల్డ్ బస్ స్టాండ్, బైపాస్ రోడ్డు, సాయిబాబా కమాన్ వంటి రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఎస్పీ ఈ ప్రణాళికలను సిద్ధం చేశారు. సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. ఫుట్‌పాత్‌లను ఆక్రమించి నిర్వహిస్తున్న వ్యాపారాలను వెంటనే వెనక్కి తరలించాలని లేదా ప్రత్యామ్నాయ స్థలాలను కేటాయించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.




# ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు తొలగించాలి

- ప్రత్యామ్నాయ స్థలాలను కేటాయించాలి
- ఆటోల కోసం ప్రత్యేక స్టాండ్ల ఏర్పాటు చేయాలి
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్
- పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణపై అధికారులతో సుదీర్ఘ చర్చ

సంగారెడ్డి, జూలై 17 (సిరి న్యూస్): సంగారెడ్డి పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ శుక్రవారం పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పట్టణంలోని చౌరస్తా, ఓల్డ్ బస్ స్టాండ్, బైపాస్ రోడ్డు, సాయిబాబా కమాన్ వంటి రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఎస్పీ ఈ ప్రణాళికలను సిద్ధం చేశారు. సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. ఫుట్‌పాత్‌లను ఆక్రమించి నిర్వహిస్తున్న వ్యాపారాలను వెంటనే వెనక్కి తరలించాలని లేదా ప్రత్యామ్నాయ స్థలాలను కేటాయించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తున్న ఆటోల కోసం ప్రత్యేక స్టాండ్లను ఏర్పాటు చేయాలని, వాహనాల క్రమబద్ధీకరణ కోసం బొల్లార్డ్స్‌ను అమర్చాలని సూచించారు. పాదచారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆక్రమణలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. కేవలం నిబంధనల అమలు మాత్రమే కాకుండా, ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని పోలీసులకు దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే సంగారెడ్డిని ట్రాఫిక్ రహిత పట్టణంగా మార్చగలమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత, ఆర్డీఓ రాఘవేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డీఎస్పీ సత్యయ్య గౌడ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. తీసుకున్న నిర్ణయాలను త్వరితగతిన అమలు చేయాలని ఎస్పీ ఆదేశించారు.




# సంగారెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాబ్ డ్రైవ్

సంగారెడ్డి : జూలై 17 (సిరి న్యూస్)

ప్రభుత్వ మహి ళా డిగ్రీ కళాశాలలో ఎన్ బి వి స్కిల్లింగ్ ఫౌండేషన్, ఐ ఐ టి హెచ్ మరియు కళాశాల టీఎస్ కేసి విభాగం సం యుక్త ఆధ్వర్యంలో ఐఐటిహెచ్ లో ఉపాధి అవకాశాల కోసం జాబ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌కు సంగారెడ్డి జిల్లా నలుమూలల నుంచి సుమారు 145 మంది నిరు ద్యోగ అభ్యర్థులు హాజరై ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అరుణ బా యి మాట్లాడుతూ, వివిధ సంస్థలు నిర్వహించే జాబ్ డ్రైవ్ లు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను అందిపు చ్చుకునేందుకు మంచి వేదికలని పేర్కొన్నారు. ఇలాంటి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల టీ ఎస్ కె సి కోఆర్డినేటర్ డాక్టర్ క స్తూరి, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ వరలక్ష్మి, ఏబివి స్కిల్లింగ్ ఫౌండేషన్ సిఓఓ రాజబలి, ఫౌండేషన్ మేనేజర్ శేఖర్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, ఐఐటీ హెచ్ -ఎన్ బీవీ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొని జాబ్ డ్రైవ్‌ను విజయవంతంగా నిర్వహించారు.







# నవ్వుల పాలవుతున్న నాలుగో స్తంభం!

## మెదక్ ప్రెస్ క్లబ్ ఎన్నికలపై ఏళ్లుగా అశ్రద్ధ



- సమస్యల వలయంలో విలేకరులు..
- మెదక్ జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల మనుగడకే పొంచి ఉన్న ముప్పు
- రెండేళ్లు గడుస్తున్నా ప్రెస్ క్లబ్ ఎన్నికల ఊసే ఎత్తని వైనం
- సమాజంలో తప్పులను ఎత్తిచూపే విలేకరులు సొంత సమస్యలను తీర్చుకోలేని దీనస్థితి
- పేరుకే ప్రెస్ క్లబ్.. అంతా బయటి వ్యక్తుల పెత్తనమే
- నిర్లక్ష్యంతో శిథిలావస్థకు చేరుతున్న భవనం..
- వార్తలు రాయాలంటే విపరీతమైన ఒత్తిళ్లు..
- బయటి వారి వార్నింగులతో ఆత్మవిశ్వాసానికి దెబ్బ
- సీనియర్లు, యూనియన్ నేతల మౌనంపై మెదక్ జర్నలిస్టుల ఆవేదన



సమాజంలో జరిగే అన్యాయాలను, అక్రమాలను ఎండగడుతూ ప్రజల పక్షాన నిలిచే 'ఫోర్త్ ఎస్టేట్' మెదక్ జిల్లా కేంద్రంలో ఇప్పుడు నవ్వుల పాలు అవుతోంది. సమాజంలో ఎక్కడైనా కాలపరిమితి ముగిసి ఎన్నికలు జరపకపోతే పేజీలకు పేజీలు వార్తలు రాసే విలేకరులు.. నేడు తమ సొంత ఇంటి సమస్యను మాత్రం పరిష్కరించుకోలేక పోతున్నారనే చర్చ జోరుగా సాగుతోంది. మెదక్ ప్రెస్ క్లబ్ కమిటీ కాలపరిమితి ముగిసి ఏండ్లు గడుస్తున్నా.. ఇంతవరకు నూతన కార్యవర్గ ఎన్నికల ఊసే ఎత్తకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. గతంలో అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నిక కావడంతో ఆ పదవి ఖాళీ అయింది. అయినా కొత్త కమిటీని ఎన్నుకోవడంలో చూపుతున్న అశ్రద్ధ జర్నలిస్టుల ఐక్యతను ప్రశ్నార్థకం చేస్తోంది.

(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్):

## ఇప్పటికైనా మేల్కోవాలి..

ఇలాగే చోద్యం చూస్తూ కూర్చుంటే మున్ముందు మెదక్‌లో జర్నలిస్టుల మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి. తమ హక్కులను తామే కాపాడుకోలేని వారు, సమాజంలోని ఇతర వర్గాల సమస్యలపై ఎలా పోరాడుతారనే అపవాదు మూటగట్టుకోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులంతా ఏకం కావాల్సిన అవసరం ఉంది. వ్యక్తిగత విభేదాలను, గ్రూపు రాజకీయాలను పక్కనబెట్టి, తక్షణమే ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలి. ముందు తమ ఇల్లు చక్కదిద్దుకుని, ఆపై సమాజాన్ని చక్కదిద్దేందుకు ధైర్యంగా ముందుకు రావాలని తోటి జర్నలిస్టులు పిలుపునిస్తున్నారు.







## ఘనమైన చరిత్ర.. నేటి దుస్థితి..




ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన ఎందరో జర్నలిస్టులు గతంలో రాష్ట్ర స్థాయి యూనియన్ నాయకులుగా చక్రం తిప్పారు. ఇక్కడి నుండి పనిచేసిన సోలిపేట రామలింగారెడ్డి ఎమ్మెల్యే గా, ఆర్. సత్యనారాయణ ఎమ్మెల్సీగా రాజకీయంగా అత్యున్నత పదవులను అధిరోహించిన ఘనమైన చరిత్ర ఈ గడ్డకు ఉంది. అలాంటి గొప్ప జిల్లా కేంద్రంలో నేడు జర్నలిస్టుల కనీస సాధకబాధకాలు చర్చించుకునే నాథుడే కరువయ్యాడు. క్షేత్ర స్థాయిలో రాత్రింబవళ్లు శ్రమి స్తున్న విలేకరులకు కనీసం వారి పిల్లల స్కూల్ ఫీజుల్లో రాయితీలు కూడా దక్కక ఆర్థికంగా విలవిలలాడుతున్నారు. పేరుకే అది జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ కానీ.. లోపల అంతా బయటి వ్యక్తుల అజమాయిషీ, పెత్తనమే నడుస్తోందని స్థానిక జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## హక్కుల కోసం పోరాడే సీనియర్ జర్నలిస్టులు ఎక్కడ?

మెదక్ జిల్లాలో ప్రస్తుతం విలేకరులు ఒక వాస్తవాన్ని వెలుగులోకి తెస్తూ ధైర్యంగా వార్త రాయాలంటే ఎన్నో రాజకీయ, సామాజిక ఒత్తిళ్లను ఎదుర్కోవాల్సి వస్తోంది. నిజాయితీగా పనిచేసే విలేకరులపై ఎవరెవరో వస్తూ వార్నింగ్‌లు ఇస్తూ, వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నారు. ఈ పరిస్థితుల్లో సీనియర్ జర్నలిస్టులు ఎక్కడ? ఎన్నో ఏళ్లుగా హక్కులంటూ పోరాడే యూనియన్ నాయకులు ఎక్కడ? మీ ఐక్యత ఏమైంది? అని జర్నలిస్టు లోకం ప్రశ్నిస్తోంది. ఇలాగే చోద్యం చూస్తూ కూర్చుంటే మున్ముందు మెదక్‌లో జర్నలిస్టుల మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందని, 'పోరాడితే పోయేది బానిస సంకెళ్లు' అనే నినాదంతో ఇప్పటికైనా మేల్కొని ముందు తమ ఇల్లు చక్కదిద్దుకుని ఆపై సమాజాన్ని చక్కదిద్దేందుకు ముందుకు రావాలని తోటి జర్నలిస్టులు పిలుపునిస్తున్నారు.

## శిథిలావస్థకు ప్రెస్ క్లబ్ భవనం




గతంలో ఎంతో మంది జర్నలిస్టులు కష్టపడి, శ్రమించి నిర్మించుకున్న ప్రెస్ క్లబ్ భవనం ఇప్పుడు ఎందుకు ఉపయోగపడుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. కనీసం జర్నలిస్టులంతా కలిసి ఒక సాధారణ సమావేశం పెట్టుకునే అవకాశం కూడా లేకుండా పోయింది. నాయకుల నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే ఆ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకునే ప్రమాదం ఉంది. ఇప్పటికే భవనం వెలుపల ఉన్న స్టీల్ రేలింగ్స్ దాదాపు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఇప్పటికైనా జిల్లా జర్నలిస్టులు స్పందించకపోతే.. ఉన్న ఆ కాస్త ఆస్తి కూడా చేజారిపోయే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది.

